## నా మొదటి ఓటు సుమన్‌కే..

■ మెడికో విద్యార్థి కొండగొర్ల సుమంత్


మెడికో విద్యార్థి కొండగొర్ల సుమంత్

కోటపల్లి, నవంబర్ 7 : చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, నిరుపేద విద్యార్థుల ఆశాజ్యోతి, ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తన మొదటి ఓటు అని మెడికో విద్యార్థి కొండ గొర్ల సుమంత్ పేర్కొన్నారు. తన మెడికల్ చదువులకు చేయూతనం దించిన బాల్క సుమన్‌కు తన ఓటు వేసి రుణం తీర్చుకుంటానని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసిన సుమన్, మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి నిరుపేదలను డాక్టర్లను చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలి పించుకోవాలని పిలుపు నిచ్చారు. కోటపల్లి మండలంలోని రొయ్యలపల్లి గ్రామానికి చెందిన సుమంత్‌కు ఓటు హక్కు రాగా తన చదువులకు అండగా నిలిచిన సుమన్, బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేయాలని ఆ విద్యార్థి కోరుతున్నాడు.

### రుణం తీర్చుకుంటా..

నా పేరు సుమంత్. మాది కోటపల్లి మండలం రొయ్యల పల్లి. ప్రభుత్వ బడి, గురుకుల పాఠశాలలో చదువుకున్న నేను గౌలిదొడ్డి గురుకుల విభాగంలో ఆపరేషన్ బ్లూ క్రిస్టల్ కింద నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్నా. ఎంబీబీఎస్ సీటు సా ధించా. నాకు ఒక ఏడాది ఫీజు అన్ని కలిపి రూ.2.60 లక్షలు అవసరం ఉండగా.. కూలి పని చేసే మా తల్లిదండ్రులు డబ్బు చెల్లించలేని స్థితిలో ఉండగా ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అండగా నిలిచారు. నా వైద్య విద్య ఆగిపోతుందనే భయంలో ఉన్న సమయంలో అండగా నిలిచాడు. ఎంబీబీ ఎస్ విద్యకు అవసరమైన మొత్తం డబ్బు మెడికల్ కాలేజీ యాజమాన్యానికి మా ఇంటి పెద్దన్న లెక్క చెల్లించి నా చదు వుకు తోడ్పాటు అందించాడు. నా వైద్య విద్య కోసం రూ.2 లక్షలు చెల్లించి మాకు దేవుడయ్యాడు. నాలాంటి ఎంతో మంది నిరుపేదలకు అండగా నిలుస్తున్న బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్న మైంది. పేద కుటుంబంలో పుట్టినవారికే పేదల కష్టాలు తెలు స్తాయి. మా లాంటి నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటూ సమాజంలో పేదలు గౌరవంగా బతికేలా ప్రోత్సహిస్తున్నాడు. పేదల సంక్షేమానికి, మారుమూల గ్రామాల అభివృద్ధికిపాటు పడుతున్న బాల్క సుమన్‌కు నాకు రాజ్యాంగం ప్రకారం సిద్ధించిన నా మొదటి ఓటును వేసి రుణం తీర్చుకుంటా.

# భరోసా కల్పిస్తున్న బీఆర్ఎస్ పథకాలు


## ఏ నలుగురు కలిసినా పథకాలపైనే చర్చ

- ■ కేసీఆర్ తమ పెద్ద కొడుకంటున్న వృద్ధులు
- ■ 'కారు'కే తమ ఓటంటున్న లబ్ధిదారులు
- ■ తాజా మ్యానిఫెస్టోతో మరింత ఊపు
- ■ ప్రతిపక్ష అభ్యర్థుల్లో గుబులు

నిర్మల్, నవంబర్ 7(నమస్తే తెలంగాణ): గత పదేళ్లుగా బీఆ ర్ఎస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలే కాకుండా, అనేక కొత్త పథకాలను ప్రవేశ పెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నది. అయితే సీఎం కేసీఆర్ ఏ హామీ ఇచ్చినా పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేసేలా ఉంటుందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. గతంలో ఎవరూ ఊహించని విధంగా రైతు బంధు, రైతుబీమా, 24 గంటల కరెంటు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, ఆరోగ్య మహిళ, కంటి వెలుగు ఇలా అనేక పథకాలను హామీ ఇవ్వకుండానే అమలు చేసిన వైనాన్ని ఎక్కడ ఏ నలుగురు కలిసినా చర్చించుకుంటున్నారు. సీఎం కేసీఆర్‌ను తమ కుటుంబ పెద్దగా, తమ కష్టాలు తెలిసిన పెద్ద కొడుకులా భావిస్తున్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల కోసం బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే విడుదల చేసిన ఎన్నికల మ్యాని ఫెస్టోలో పొందుపర్చిన పథకాలు సైతం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పేదల పాలిట గుదిబండగా మారిన గ్యా స్ సిలిండర్ ధరను రూ.400కే అందిస్తామని మ్యానిఫెస్టోలో పేర్కొనడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఆసరా పింఛన్లను దశలవారీగా రూ.5 వేలకు పెంచడం, ది వ్యాంగుల పింఛన్‌ను రూ.6016కు పెంచడంతో పాటు, అసైన్డ్ భూములపై ఆంక్షల ఎత్తివేత, రైతుబంధు సాయం ఎకరాకు రూ.16 వేలకు పెంచడం వంటి హామీలపై ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పట్ల సానుకూలంగా ఉన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద పేద మహిళలకు రూ.3 వేల జీవన భృతి, అగ్రవర్ణ పేదలకు రెసి డెన్షియల్ స్కూళ్లు, పేద కుటుంబాలకు కేసీఆర్ బీమా, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యబీమా పరి ధిని రూ.15 లక్షల వరకు పెంచడం లాంటి పథకాలు ప్రజల్లో భరోసాను కల్పిస్తున్నాయి. గతంలో ఇచ్చిన హామీలతో పాటు అనేక కొత్త పథకాలను అమలు చేసిన కేసీఆర్.. ఈ సారి కూడా మళ్లీ కేసీఆర్ వస్తే తమకు కచ్చితంగా పథకాలు అందుతాయన్న ధీమాలో ప్రజలు ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు స్పష్టం చేస్తు న్నారు. దీంతో లబ్ధిదారులంతా మళ్లీ కారుకే పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వంపై జనంలో పెద్దగా వ్యతిరేకత కనిపించకపోవడంతో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు చేసేదేమి లేక తలలు పట్టుకుంటున్నారు.

### పూర్తి పారదర్శకత కారణంగానే...

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పథకాల అమలులో పూర్తి పారదర్శకత పాటించిన కారణంగానే సీఎం కేసీఆర్ పథకాలపై ప్రజల్లో బలమైన విశ్వాసం ఉందంటున్నారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతుండడంపై ప్రజలు బీఆర్ఎస్ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇటీవల జిల్లాలోని నిర్మల్, ముథోల్ నియోజకవర్గాల్లో జరిగిన సీఎం సభలు సూపర్ సక్సెస్ కావడం.. మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయనున్న పథకాలను స్వయంగా కేసీఆర్ ప్రకటించ డంతో పల్లెలు, పట్టణాల్లో కారు జోష్ మరింత పెరిగింది. ఇటీ వల ముథోల్ నియోజకవర్గంలోని కుంటాల మండలంలో బీఆ ర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తుండగా ఓ వృద్ధు రాలు ఎదురుపడి.. తన పెద్ద కొడుకు కేసీఆరేనని అందరి ముందు స్పష్టం చేసింది. అంతే కాకుండా నా ఓటుతో పాటు మరో పది ఓట్లు కారు గుర్తుకే వేయిస్తాననడంతో అక్కడున్న వారంతా సదరు మహిళను అభినందించి వెళ్లిపోయారు. ఇలాంటి సంఘటనలు కేసీఆర్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శన మని పలువురు చర్చించుకుంటున్నారు. కేసీఆర్ పథకాలు చాప కింద నీరులా తమను ఎక్కడ పుట్టి ముంచుతాయోనని కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల్లో ఆందోళన కనిపిస్తోంది. కాగా ఇప్ప టికే జిల్లాలోని ముథోల్, ఖానాపూర్, నిర్మల్ నియోజకవర్గాల్లో కారు జోరుకు తోడు పథకాలు మరింత పరుగు పెట్టిస్తున్నాయి.



బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో

మొత్తానికి బీఆర్ఎస్ పథకాలు ప్రజల్లో చర్చకు దారితీయడమే కాకుండా, పేదల కళ్లల్లో ఆనందబాష్పాలు నింపుతున్నాయి..

### ❖ కేసీఆర్‌నే ప్రజలు నమ్ముతరు..



గతంలో ఎందరో ముఖ్య మంత్రులు వచ్చిన్రు.. పోయిన్రు.. కాని కేసీఆర్ మాది రిగా అందరి బాగుకోసం ఎవరూ ఆలోచించలేదు. రైతులు, వృద్ధులు, దివ్యాం గులు, వితంతువులు, బీడీ కార్మి కులు, బాలింతలు ఇలా అందరినీ ఆదుకున్న గొప్ప మనిషి కేసీఆర్ సారు. ఇప్పుడు కాంగ్రెస్, బీజేపోళ్లు వచ్చి మాకు ఓటేయున్రి.. మేం అది చేస్తం, ఇది చేస్తం అంటున్నరు. కానీ వాళ్లను ఎవరూ నమ్మరు. ఒక్క కేసీ ఆర్‌నే ప్రజలు నమ్ముతరు. ఎందుకంటే గత పదేండ్ల సంది కండ్లారా చూసినం. ఎన్నికలప్పుడు చెప్పినవే కాకుండా, చెప్పనివి కూడా ఎన్నో చేసిన్రు. రైతు బంధు ఇవ్వడం వల్ల మా లాంటి రైతుల జీవితాలు బాగుపడ్డయ్. అప్పుల బాధలు పోయినయ్. వచ్చే సారి ఇంకా పెంచుతమని హామీ ఇచ్చిన్రు. మళ్లీ కేసీ ఆర్ సారే రావాలి. **-మైస భూమేశ్, రైతు, సిద్దాపూర్**

# వేతన వెలుగులు

## బీఆర్ఎస్ పాలనలో చిరుద్యోగులకు భారీగా పెరిగిన జీతాలు


సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న ఆశ కార్యకర్తలు (ఫైల్)

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ) : స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపింది. గ్రామస్థాయిలో పనిచేసే చిరుద్యోగులైన ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు, హోంగార్డులు, వీఆర్వోలు, 108 సిబ్బంది, విద్యుత్ శాఖ చిరు ద్యోగులు, విద్యావలంటీర్లు, వీవోఏలు, కాంట్రాక్టు లెక్చరర్లు ఇలా అన్ని వర్గాల శ్రమను గుర్తించి దశల వారీగా వేతనాలు పెంచుతూ వచ్చింది. సమైక్య పాలనలో వేతనాల కోసం ఎదు రుచూసిన చిరుద్యోగులు.. ఇప్పుడు ప్రత్యేక తెలం గాణలో తాము అడుగక ముందే ఊహించిన దాని కన్నా ఎక్కువ వేతనాలు అందుకుంటున్నారు.

### అంగన్‌వాడీలకు అండగా..

ఉమ్మడి రాష్ట్రంలో అంగన్‌వాడీల ఆకలికేకలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. శ్రమకు తగిన వేతనం ఏనాడూ ఇవ్వలేదు. కానీ, టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదేళ్లలో మూడుసార్లు జీతాలు పెంచడంతో పాటు వారి హోదాను అంగన్‌వాడీ కార్యకర్తల నుంచి అంగన్ వాడీ టీచర్ల స్థాయికి పెంచింది. సమైక్యరాష్ట్రంలో రూ. 2 వేల జీతం ఉండగా, ప్రస్తుతం రూ. 12 వేలు అందుకుంటున్నారు. ఇక ఆయాలు రూ. 8 వేలు తీసుకుంటున్నారు. జిల్లాలో 767 మంది అంగన్‌వాడీలు, 767 మంది ఆయాలు, 86 మంది మినీ అంగన్‌వాడీలకు ప్రయోజనం కలి గింది.

### 'ఆశ'లకు భరోసా

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆశ కార్యర్తల జీవితాల్లో వెలుగుల నిండాయి. ఆశ కార్యకర్తల వేతనాలను రూ. 400 నుంచి ఏకంగా రూ. 6 వేలకు పెంచేసింది తెలంగాణ ప్రభుత్వం. ఏళ్ల తర బడి వేతనాల పెంపుకోసం ఎదురుచూస్తున్న ఆశ కార్యర్తల దశాబ్దాల కలను సర్కారు నెరవేర్చింది. ఆశ కార్యకర్తల విధుల్లోనూ మార్పులు చేసింది. ఆశలకు శిక్షణ ఇచ్చి గుర్తింపు కార్డులు, యూని ఫాంలను అందించింది. జిల్లాలో 802 మంది ఆశ కార్యకర్తలకు ప్రయోజనం కలుగుతోంది.


అంగన్‌వాడీలు

- ■ దశలవారీగా ఊహించని రీతిలో పెంపు
- ■ మారిన గ్రామస్థాయి ఉద్యోగుల ఆర్థిక పరిస్థితులు
- ■ జిల్లాలో వేలాది మందికి ప్రయోజనం

### గ్రామ సేవలకులకు గౌరవం

గ్రామసేవలకు ప్రభుత్వం గౌరవ ప్రదమైన వేతనాలు పెంచి వారి హోదానుమార్చింది. చాలీ చాలని వేతనాలతో ఏళ్లకేళ్లు ఇబ్బందులు పడ్డ వారికి ఒకేసారి రూ. 6,600 నుంచి రూ. 10,500లకు పెంచేసింది. ఈ లెక్కన జిల్లాలో 320 మందికి ప్రయోజనం కలిగింది. ఇటీవలి కాలంలో వీరిని వివిధ శాఖల్లో పర్మినెంట్ చేసింది. గ్రామ సేవకుల వేతనాలు రూ. 15 వేల నుంచి 18 వేలకు పెరిగాయి.


సమావేశమైన వీవోఏలు

### రెట్టింపైన వీవీల వేతనాలు

మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశా లల్లో పనిచేస్తూ విద్యాబుద్ధులు నేర్పించే విద్యా వలంటీర్ల వేతనాలను తెలంగాణ ప్రభుత్వం రెట్టింపు చేసింది. రూ. 6 వేల నుంచి రూ. 8 వేల వరకు ఉన్న వేతనాలను రూ. 12 వేలకు పెంచే సింది. జిల్లాలో 754 మంది విద్యా వలంటీర్లకు ప్రయోజనం చేకూరుతున్నది.

### తీరిన కాంట్రాక్టు లెక్చరర్ల కష్టాలు..

కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్న కాంట్రాక్టు లెక్చరర్ల కన్నీళ్లను టీఆర్ఎస్ ప్రభుత్వం తుడిచింది. ప్రభుత్వ లెక్చరర్లతో సమానంగా గుర్తింపునిచ్చింది. రూ. 18 వేల నుంచి రూ. 38 వేలకు జీతం పెంచడమేగాక రెగ్యులర్ చేసింది. దీంతో వీరి వేతనాలు రూ. 65 వేలకు చేరాయి. గతంలోనున్న ఏ ప్రభుత్వం కూడా ఒకేసారి ఇంత మొత్తంలో వేతనాలు పెంచింది లేదు. పైగా రెగ్యు లరైజ్ చేయాలనే ఆలోచన కూడా చేయలేదు. జిల్లాలో 11 జూనియర్ కళాశాలల్లో 120 మంది కాంట్రాక్టు లెక్చరర్లు పనిచేస్తున్నారు.

### వీవోఏల వేతనాల పెంపు

గ్రామాల్లో మహిళా స్వశక్తి సంఘాలను ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ల (వీవోఏలు)కు ఇప్ప టికే రెండుసార్లు వేతనాలు పెంచారు. ప్రస్తుతం రూ. 6,900ల జీతం ఉండగా, రూ. 1,100కు పెంచి.. రూ. 8000 చేశారు. జిల్లాలోని 15 మండలాల పరిధిలో 397 మంది వీవోఏలకు ప్రయోజనం కలగనున్నది.